# రైతుల గోడు పట్టించుకోని కాంగ్రెస్




**భూదాన్‌పోచంపల్లి-నవభూమి:** రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి గోడు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శనివా రం భూదాన్‌పోచంపల్లి, గౌసుకొండ, రేవణపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రేవణపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందని ప్రకటించారని, ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. అనేక హామీలతో అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పిన సీఎం నేడు కేవలం సన్న ధాన్యానికే బోనస్ అం టూ సన్నాయినొక్కులు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెసపార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతుంద ని, రైతు డిక్లరేషన్ పేరుతో ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. వరి ధాన్యం మీద కేంద్రం ఇచ్చే మద్దతు ధరకు అదనంగా రూ.500 ఇస్తానని వాగ్ధానాలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. రాష్ట్రంలోని 64 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఇస్తామని హామీ ఇచ్చి కేవలం 17లక్షల రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని, కేవలం సీఎం రేవంత్‌రెడ్డి విధానాలకు మాత్రమే తాము వ్యతిరేకం అని అన్నారు. బోటు షికారు చేసిన సీఎంకు రైతుల కష్టాలు చూసేందుకు తీరిక లేదన్నారు.రేవంత్‌రెడ్డి పచ్చి అబద్దాలకోరు మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని, కేవలం రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకే తాము వ్యతిరేకం అని కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన భూదాన్‌పోచంపల్లిలో విలేకరులతో మాట్లాడా రు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం పక్క రాష్ట్రాల్లో అబద్దాల ప్రచారం చే స్తోందన్నారు. మూసీ ప్రక్షాళన చేయాల్సిందేనని, అయితే పేదల ఇళ్లను కూల్చడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్యక్రమాల్లో నాయకులు కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, గూడూరు నారాయణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పడమటి జగన్మోహన్‌రెడ్డి, సుర్కంటి రంగారెడ్డి, మేకల చొక్కారెడ్డి, కర్నాటి ధనుంజయ్య, పోతంశెట్టి రవీందర్, చిక్క కిష్ట, ఎన్నం శివకుమార్, మహేందర్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన అన్నదాతలు




2

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

11 నవంబర్,2024 సోమవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


## సర్వేను దేశమంతా

# గమనిస్తోంది



**భువనగిరి -నవభూమి:** సర్వేను దేశమొత్తం గమనిస్తుదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమా ర్ సుల్తానియా, కలెక్టర్లతో కలిసి శనివారం ఆయన ఇంటింటి కుటుంబ సర్వేపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇంటింటికి స్టిక్కర్లను పూర్తి చేసుకున్న తర్వాత సర్వేను ఎన్యుమరేటర్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. సర్వేలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేసి ఒక వేళ సందేహాల ను కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వేపై ప్రజలతో మమేకమైతే వారి సందేహాలు ఏమిటో తెలుస్తాయన్నారు. అందరూ కలిసి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గంగాధర్, వీరారెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి పాల్గొన్నారు.సర్వే ప్రక్రియలో మార్గదర్శకాలు పాటించాలి సమగ్ర కుటుంబ సర్వే పూర్తయ్యే వరకూ బా ధ్యతాయుతంగా మెలగాలని కలెక్టర్ సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఇబ్బంది లేకుండా ముందుకు వెళ్లాలన్నారు.సర్వేకు అందరూ సహకరించాలి పంచాయతీరాజ్ కమిషనర్ అనితారామచంద్రన్ భువనగిరి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేకు అందరూ సహకరించాలని పంచాయతీరాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు. శనివారం భువనగిరిలో సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్యూమరేటర్లు అడిగే వివరాలన్నింటినీ ప్రజలు తెలపాలన్నారు. సర్వేపై అపోహలను వీడాలని, కేవలం రాష్ట్ర ప్రజల సమగ్ర వివరాలు తెలుసుకునేందుకు, నూతన సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సర్వే నిర్వహిస్తోందన్నారు. సర్వేలో నిర్లక్ష్యం చూపవద్దన్నారు. రోజువారి సర్వే వివరాలను అదే రోజు తప్పనిసరిగా ఆన్‌లైన్ చేయాల్సిందేనని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గంగాధర్, వీరారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి నాగిరెడ్డి, మునిసిపల్ కమిషనర్ పి.రామాంజుల్‌రెడ్డి, ఎంపీడీవో టి.నాగిరెడ్డి పాల్గొన్నారు. వలిగొండ: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు. శనివారం మందపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు.



3

## ప్రభుత్వ ఉపాధ్యాయులు అయ్యప్పలకు అన్నదానం కందిమల్ల సైదులు సునీత



**గరిడేపల్లి నవభూమి** మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామ నివాసి ప్రభుత్వ ఉపాధ్యాయులు కందిమల్ల సైదులు ధర్మపత్ని సునీత కుమార్తెలు ఝాన్సీ శ్రీ దివ్యశ్రీ కుటుంబ సభ్యులు అయ్యప్పలకు ఆదివారం అన్న ప్రసన్నం, అన్నదానం చేసినారు కార్తీక మాసం 9 వ రోజు సందర్భంగా అన్న ప్రసన్న కార్యక్రమం గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో వందమంది అయ్యప్పలకు సన్నిధానం లో ఉన్న అయ్యప్ప స్వాములకు తీర్థప్రసాదాలు అన్న ప్రసన్న కార్యక్రమము ఏర్పాటు చేసినారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు కందిమల్ల సైదులు ధర్మపత్ని సునీత మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణ కటాక్షం మాపై మా పిల్లలపై ఉండాలని అయ్యప్ప స్వాములకు అన్న ప్రసన్న అన్నదాన కార్యక్రమము చేపట్టినట్టు ఆయన తెలిపినారు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యఫలమని ఈ అవకాశం మా కుటుంబ సభ్యులకు దొరకడం చాలా అదృష్టం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం తాంత్రిక పూజారి పల్ల శ్రీనివాసరావు తాంత్రి ( దుబాయ్ శ్రీను తాంత్రి ) మాల ధరించిన అయ్యప్ప స్వాములు భారీగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పదని హరిహరపుత్ర అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే అవకాశం రావడం చాలా సంతోషకరమని ఆ అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు మా కుటుంబం పై మాపై ఉండాలని ఆయన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి దంపతులు అయ్యప్ప స్వాములకు నమస్కరించినారు వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప స్వాములు ఉపాధ్యాయులు కందిమల్ల సైదులు ధర్మపత్ని సునీత ఝాన్సీ శ్రీ దివ్యశ్రీ కుటుంబ సభ్యులను అయ్యప్ప స్వాములు ఆశీర్వదించినారు.

## ఆటో కార్మికులకు అండగా ఎర్రజెండా

### ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి సయీద్

**మిర్యాలగూడ నవంబర్ 10:–** కార్మికులకు అండగా ఎర్రజెండా ఉంటుందని ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండీ.సయీద్ అన్నారు. పలువురు ఆటో డ్రైవర్లు ఆదివారం ఏఐటీయూసీలో చేరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు జరపాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా ఉన్నప్పుడే హక్కులు సాధింపబడతాయన్నారు. కార్మికుల హక్కులను ప్రభుత్వాలు హరించి వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు బలమైన ఉద్యమాలు జరపాలన్నారు. అనంతరం ఆటో యూనియన్ నూతన కమిటీకి గౌరవ అధ్యక్షులుగా వలపట్ల వెంకన్న, అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్కె రహీం, ఎస్కె జానీ, కోశాధికారి వల్లపు దాసు టోనీ, ఉపాధ్యక్షులు ఉపేందర్, అన్వర్, కార్యవర్గ సభ్యులుగా యూసుఫ్, అజీజ్, అన్వర్, నసీర్ పాష, ఉపేందర్, కృష్ణ, కనకయ్య, శ్యాంసుందర్ ఎన్నుకున్నారు.




### ధాన్యానికి రాని మద్దతు ధర

# రోడ్డెక్కిన అన్నదాతలు

- యాద్దార్‌పల్లి, వేములపల్లి మిల్లుల వద్ద రైతుల రోడ్లపై ధర్నాలు
- ఒకేరోజు తరలివచ్చిన 3వేల ధాన్యం ట్రాక్టర్లు




**మిర్యాలగూడ–నవభూమి, నవంబర్ 10:** మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లుల వద్దకు ఒక్కసారిగా తరలివచ్చిన ధాన్యం లోడ్ల ట్రాక్టర్లు రోడ్ల వెంట ఆదివారం బారులు తీరాయి. ఆదివారం ఒక్కరోజే మిర్యాలగూడ రైస్ మిల్లులకు సుమారు 8వేల ట్రాక్టర్లకు పైగా ధాన్యం వచ్చింది దీంతో కొనుగోలు ప్రక్రియ మందగించింది. కోదాడ రోడ్డు వైపు యాద్దార్‌పల్లి మిల్లుల్లో ఉదయం పూట సైలోలు నిండిపోవడంతో ఉదయం 11గంటల వరకు ధాన్యం కొనుగోలు నిలిపివేశారు. దీంతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ రోడ్లపైనే ట్రాక్టర్లను నిలిపి రాస్తారోకో చేశారు. కాగా నల్లగొండ55 రోడ్డులో వేములపల్లి మండలం పరిధిలోని మిల్లుల వద్ద ట్రాక్టర్లు భారీగా తరలివచ్చాయి. రోడ్డుపై ఒక ట్రాక్టర్ ప్రమాదానికి గురై రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో సుమారు 2గంటల పాటు ట్రాక్టర్ల రాకపోకలకు అంతరాయం కలిగాయి. మరోవైపు ధాన్యాన్ని రైతులు మద్దతు ధరకు కొనుగోలు చేయాలంటూ రాస్తారోకో చేశారు. రోడ్డుపై ప్రమాదానికి గురైన ట్రాక్టర్‌ను అద్దంకి–నార్కట్‌పల్లి రహదారి అధికారులు తొలగించడంతో పలు మిల్లుల వద్ద ధాన్యం కొనుగోలు చేపట్టారు. మహీంద్ర చింట్లు, చింట్లు రకాలైన సన్నరకం ధాన్యానికి రూ. 2,150 నుంచి రూ. 2,250 వరకు ధరలు వేస్తున్నారని రైతులు యాద్దార్‌పల్లి మిల్లుల వద్ద, వేములపల్లి పరిధిలోని మిల్లుల వద్ద ధర్నా చేశారు. అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే చెప్పినా దక్కని మద్దతు ధర రైతుల ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలంటూ శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో మిర్యాలగూడ రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌లు సుదీర్ఘంగా 3గంటల పాటు మద్దతు ధర అందించాలంటూ సమీక్ష నిర్వహించారు. సన్నరకం ధాన్యానికి రూ. 2,320 నుంచి రూ. 2,400 వరకు కొనుగోలు చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు వారు చెప్పిన దానికి అంగీకరించారు. ఆదివారం మిల్లుల వద్ద భారీగా ట్రాక్టర్లు బారులు తీరడంతో ఆచరణలో మాత్రం పచ్చిగింజ అంటూ, తేమ శాతం ఆధికంగా ఉందని, ధాన్యం రంగు మారిందని పలు రకాల సాకులతో రూ. 2,150 నుంచి రూ. 2,350 వరకు కొనుగోలు చేశారు. కాగా ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ చెప్పినా కూడా రూ. 2,300లోపు ధరకు ఎక్కువ ధాన్యం కొనుగోలు చేశారని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మిల్లర్లు గంటల వ్యవధిలోనే దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



# దివ్య..సావిత్రి సమేత..స్వశక్తి

**భువనగిరి–నవభూమి:** స్వయం ఉపాధిలో మహిళలు ఎదుగుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారం అందిపుచ్చుకుంటూ పలు వ్యాపారాలు నిర్వహిస్తూ పలువురికి ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. తమకు ఆసక్తి ఉన్న స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తూ తోటి వారికి మార్గదర్శకంగా నిలుస్తున్నారు. భువనగిరి పట్టణ పరిధిలో 1208 మహిళా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. పొదుపు సంఘాల్లో వ్యక్తిగత రుణాలు పొందుతూ చిరు వ్యాపారాలు, బృందంగా రుణాలు పొందుతూ చిన్న, మధ్య తరహా వ్యాపారాలు చేస్తూ కుటుంబ పోషణలో భాగస్వాములు అవుతున్నారు. ఆసక్తి ఉన్న మహిళలకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది బ్యాంకు లింకేజీ రుణాలతో పాటు ఇందిర మహిళా శక్తి, పీఎస్ఎంఈ, ముద్ర, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ పథకాల రుణాలను ఇప్పిస్తుండటంతో వ్యాపారాలను విస్తరిస్తూ నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు. రుణంతో బేకరి విస్తరణ భువనగిరి పట్టణం రాంనగర్‌కు చెందిన బట్టు సావిత్రి గత కొన్నేళ్లుగా బేకరీని నిర్వహిస్తున్నారు. ఆహార పదార్థాలు తయారు చేసి హోల్‌సేల్‌గా రిటైలర్స్‌కు విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నారు. మెప్మా సిబ్బంది రూ. 10లక్షల బ్యాంకు లింకేజీ రుణం ఇప్పించారు. అధునాతన పరికరాలు కొనుగోలు చేయనున్నారు. నిత్యం పది దుకాణాలకు ఫైన్ బిస్కిట్, బన్, క్రీం బన్, కప్ కేక్ విక్రయిస్తున్నారు. నిత్యం రూ. 20వేల నుంచి రూ. 30 వేల వ్యాపారం జరుగుతున్నట్లు బట్టు సావిత్రి తెలిపారు. ప్రస్తుతం ఏడుగురు మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ముద్ర రుణంతో హోటల్ భువనగిరి పట్టణానికి చెందిన ఒంగోలు దివ్య హోటల్‌ను నిర్వహిస్తున్నారు. రూ. 4.80 లక్షల ముద్ర రుణం పొందారు. గతంలో బండిపై అల్పాహారం విక్రయించే దివ్య, ప్రస్తుతం పూర్తిస్థాయి హోటల్‌ను తన సోదరుడు ఒంగోలు కౌశిక్ సహకారంతో నిర్వహిస్తున్నారు. గతంలో రూ. 3వేల నుంచి రూ. 4వేల వరకు జరిగే వ్యాపారం ప్రస్తుతం రూ. 15వేల నుంచి రూ. 20వేల వరకు జరుగుతుందని దివ్య తెలిపారు. ప్రతినెలా రూ. 8600 రుణ వాయిదాను క్రమంగా చెల్లిస్తున్నామని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన అల్పాహారం అందించడంతో పాటు ఆహారం, ఆర్డర్లపై క్యాటరింగ్ సేవలు అందిస్తున్నామన్నారు.



## మలేషియా దశాబ్ది ఉత్సవాల్లో మోత మోగించిన డప్పు కళాకారుడు అమరవరపు సతీష్








**నల్లగొండ-నవభూమి:** మైట మలేషియా తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహిస్తున్న తెలంగాణ 10 ఏళ్ల పండుగ ప్రోగ్రాం కోసం మైటా ఆహ్వానం మేరకు ఉస్తాద్ పెరణి రాజ్ కుమార్ పెరణి నృత్యం అందె డప్పు భాస్కర్ ఉస్తాద్ బృందం వీరిద్దరి బృందం సభ్యుడు అమరవరపు సతీష్ తమ డప్పు దరువుతో మలేషియాలో సుబ్రహ్మణ్యం స్వామి టెంపుల్ ప్రపంచ ప్రఖ్యాతి కంచిన ట్విన్ టవర్స్ ముందు అద్భుతం నిర్వహించిన మలేషియా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలల్లో అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించారు. వీరి బృందాన్ని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు అభినందనలు తెలిపారు.వీరికి తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ ప్రోద్బలంతో ముందుకు పోతున్నారు ,పల్లెల నుండి గల్లీ నుండి విదేశీ ఖండతారాలకు విష్వవేదిక మీద వీరు చేస్తున్న కృషిని అభినదిద్దాం వీరికి ప్రపంచ వ్యాప్తంగా ఇంకా మరిన్ని ప్రదర్శనలు ఇవ్వాలని కోరుకుందాం.

## రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన హర్షించదగ్గ విషయం

### బీసీ విద్యార్థి నాయకురాలు చీకూరి లీలావతి



**హుజూర్‌నగర్ నవభూమి ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేపట్టడం హర్షించదగ్గ విషయం బీసీలకు న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని బీసీలలో 100కు పైగా సబ్ కులాలు ఉన్నాయని బీసీలకు ఓ బి సీ లు , ఎస్సీలు, ఎస్టీలుకు సామాజిక న్యాయం జరుగుతుందీ అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన పత్రంలో అవసరం లేని కాలాలను కూడా ప్రభుత్వం గమనించి తొలగించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణమే బీసీల కుల గణన చేయాలని బీసీలంతా గళం ఇప్పాల్సిన సమయం వచ్చింది. బీసీలకి చట్ట సభలు న్యాయం జరుగుతుందని పత్రిక ప్రకటన ద్వారా బీసీ విద్యార్థి నాయకురాలు విన్నపం ఒక పోరాట వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు.

### రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోకుంటే

# రైస్ మిల్లులను సేజ్ చేస్తాం

- జూలూరు పిఏసిఎస్ సెంటర్‌ని సందర్శిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు
- నారాయణగిరిలో కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు
- కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలి
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 10** రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకుంటే రైస్ మిల్లులను సేజ్ చేస్తామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. పురపాలక మండల వ్యాప్తంగా ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. పోచంపల్లి, నారాయణగిరి, జగత్ పల్లి ,పెద్దగూడెం, జూలూరు గ్రామాలలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు విషయాలపై అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వేగవంతం గా కొనుగోలు చేయాలని అధికారులు అంతా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా సోమవారం నిర్వహించనున్న ప్రజావాణిని కూడా ఆపేసి అధికారులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉండి కొనుగోలు వేగమంతమయ్యే విధంగా కృషి చేయాలని ఆదేశించామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోచంపల్లి మండలంలోని అత్యధికంగా ధాన్యం దిగుబడి ఉంటుందని ఆయన తెలిపారు దీని అనుగుణంగా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామని అని తెలిపారు.ఇక్కడ కొనుగోలు దిగుమతి ఎలాంటి ఇబ్బంది వచ్చిన వెంటనే స్పందించే విధంగా ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.రైస్ మిల్లర్లతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకునే విధంగా ఎక్కువ మొత్తంలో హమాలీలను ఉదయం రాత్రి పని చేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు సహకరించాలని ఆయన అన్నారు. ఇప్పటికి కొనుగోలు వేగవంతం చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని దానికి అనుగుణంగా రైతులు తెచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం ఇచ్చిన నాన్స్ ప్రకారం ఉండే విధంగా ఏర్పాటు చేసుకుంటే వెంటనే కొనుగోలు చేపట్టుకోవచ్చని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ దాంతోపాటు వర్షం వచ్చిన ఇబ్బంది లేకుండా తార్పన్ కవర్లు కూడా అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. మిల్లర్లు ధాన్యం దిగుమతిలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను కూడా అప్పటికప్పుడే తొలగించే విధంగా అధికారులు ఉన్నారని రైతులు ఆందోళన చెందకుండా ప్రతి రైతుల పండించిన చివరకు ధాన్యం గింజ వరకు కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని ప్రభుత్వం అందించే మద్దతుతో పొందాలని ఆయన తెలిపారు.కుల గణన సర్వేకు అందరూ సహకరించాలి తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. జూలూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కుల గణన సర్వే ప్రారంభమైందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 55 వేల కుటుంబాలను గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. అన్ని కుటుంబాలు ఇప్పటికే స్టిక్కరింగ్ పూర్తయిందని తెలిపారు.1789 ఎనిమినేటర్ నియమించడం జరిగిందని ఆయన తెలిపారు .ఇందులో 1 89 మంది సూపర్వైజర్ నియమించడం జరిగిందని ఆయన తెలిపారు ప్రజలకు ఎవరికీ ఇబ్బందులు గాని జరగని ఆయన అన్నారు . సర్వేకొచ్చిన అధికారులకు సర్వే విరాలను తెలిపే విధంగా ప్రజల కృషి చేయాలని దేనికి అనుగుణంగా తమకు సంబంధించిన ఆధార్, రేషన్, ధరణి పాస్ పుస్తకాల దగ్గర ఉంచుకోవాలని ఆయన తెలిపారు. 75 కాలమ్స్ ఉన్న ఈ సర్వేలో తమకు సంబంధించిన వివరాలను ప్రజలు నిర్భయంగా తెలుపుకోవచ్చును ఆయన తెలిపారు. మీ సర్వే కోసం అధికారులంతా ఎలాంటి సెలవులు లేకుండా ప్రతిరోజు విధుల్లోనే ఉంటారని ఆయన తెలిపారు. దున్నకల కాలం వస్తున్న నేపథ్యంలో ఉదయం పూటనే అధికారులు గ్రామాలలో వెళ్లి సర్వే నిర్వహించే విధంగా ఆదేశించామని ఆయన తెలిపారు. దేశంలోనే ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న









ఈ సర్వే అందరూ సహకరించి విజయవంతం చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. 18 దాటిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకునే విధంగా బూత్ అధికారులు ఉన్నారని ఆయన తెలిపారు గ్రామాలలో మరణించిన వారి ఓట్లను ఓటర్ల లిస్టులో తీసే విధంగా డెత్ సర్టిఫికెట్లను సమర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పి ఆర్ డి డి నాగిరెడ్డి, జిల్లా అధికారులు వనజాత ,శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయసంచాలకుల వెంకటేశ్వర్లు, తాసిల్దార్ మహేందర్ రెడ్డి, ఎమ్మారై వెంకట్ రెడ్డి, ఏ ఆర్ ఐ నరసింహారెడ్డి, మండల వ్యవసాయ అధికారి శైలజ, ఏపిఎం నీరజ, పిఏసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్, సీఈవోలు బాల్రెడ్డి, నరసింహ, తదితరులు ఉన్నారు.

## జీవో 317 సమస్య పరిష్కరించాలి..పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### బంజార ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథనాయక్

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 10:–**రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ,రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, జీఓ 317 ద్వారా ఇతర జిల్లాలకు కేటాయించిన ఉద్యోగ, ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథనాయక్ కోరారు. ఆదివారం మిర్యాలగూడలో జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడుతూ 317 జీఓ భాదితుల సమస్యలపై ప్రభుత్వం నియమించిన ఉప సంఘం నివేదిక సమర్పించి పక్షం రోజులు గడిచిందని ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో అనేక మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఉద్యోగుల పీఆర్సీ అమలు, డిఎ చెల్లింపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశతో ఎదురు చూస్తున్నారని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని, ప్రస్తుతం రిటైర్డ్ అవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల బిల్లులు పెండింగ్ లేకుండా వెంటనే చెల్లించాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు గోపి, రవి, మక్ల, రమేష్, చందు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సంప్రదాయాలే ఊపిరి.. ఆచారాలే దైవం

**దేవరకొండ–నవభూమి:** "నాకేమా భురియా గాలెన్ చ్వారీ, ఓర్ హతేమా బలియ పారెలెన్ ఆరి, నాకేమా బురియా కత్తే గడాయి, హతేమా బలీయ కత్తే చడ్యీ" ప్రకృతిలోని పలు అందాలు, వింతైన ఆచారాలతో గిరిజన తండాలు నాగార్జునసాగర్ లోతట్టు ప్రాంతాల్లో తటస్థపడతాయి.కొండ.. కోనల్లో సహజసిద్ధ వాతావరణంలో ఉండే ఈ తండాలకు వెళ్తే.. అక్కడి ఆహ్లాదం, గిరిజనుల అనురాగాలు, ఆప్యాయతలు, మధురానుభూతులు మిగులుస్తాయి. ఆ మహిళల కట్టు, బొట్టు, పద్ధతులు, అలవాట్లు, ధరించే ఆభరణాలు, దుస్తులు..వారి సంస్కృతి, సంప్రదాయలకు అద్దం పడతాయి. వారి పండగలు, వినూత్న ఆచారాలు ఈ పచ్చని కొండల్లో కన్పిస్తూ ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయి. లోయల్లో, అడవుల్లో తరతరాలుగా ప్రకృతి మాత ఒడిలో జీవిస్తున్న గిరిజనులు తమ ప్రాచీన ఆచారాలను అనుసరిస్తూ వారి ప్రత్యేక నాగరికత వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో దాదాపు 3 లక్షలకు పైగా గిరిజనులు ఆయా తండాల్లో, గ్రామాల్లో నివాసం ఉంటున్నారు.నేరెడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలో తుల్జాభవాని దేవాలయానికి రాష్ట్రంలోని నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. మహారాష్ట్రలోని తుల్జాభవాని ఆలయాన్ని సందర్శించేందుకు వీలుపడని గిరిజనులు ఇక్కడికొచ్చి మొక్కులు తీర్చుకుంటారు. జాతర సమయంలో సాగర్ బ్యాక్‌వాటర్ నీళ్లు ఈ దేవాలయానికి తాకుతాయి. ఆలయం పక్కనే ఏర్పాటు చేసిన వీరశివాజి విగ్రహం, శివయ్యను తాకిన గంగమ్మ తరహాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.అలంకరణలూ విభిన్నమే.. తెలంగాణలో అత్యధికంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గంలో మారుమూల గ్రామాలు, తండాల్లో గిరిజనులు నివసిస్తున్నారు. నియోజకవర్గంలో 300లకు పైగా తండాలు, ఆవాస గ్రామాల్లో 80 వేలకు పైగా గిరిజనులు అటవీ సంపదను నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. చరిత్రల కాలంనాటి సంప్రదాయ దుస్తులను వీరు నేటికీ ధరిస్తున్నారు.గిరిజనల జీవన విధానం విభిన్న రీతిలో ఉంటుంది. పట్టణాలకు దగ్గరలో ఉన్న తండాల్లో వారి జీవనశైలిలో కొద్దిగా ఆధునిక పోకడలు కనిపిస్తున్నా.. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న వారు నేటికీ నాగరికతకు దూరంగానే ఉన్నారు.



### ధాన్యానికి మద్దతు ధర రాక

# మిల్లుల వద్ద రైతుల ఆందోళన

◆ రైతులకు అండగా ఎమ్మెల్యే బిఎల్ఆర్









**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 10:–** మిర్యాలగూడలోని పలు రైస్ మిల్లులు రైతు ధాన్యానికి మద్దతు ధర రాక ఆందోళన చేపట్టగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వేములపల్లి మండలంలోని రైస్ మిల్లుల వద్దకు ఆదివారం చేరుకుని రైతులతో కలసి ధాన్యం ధరల గురించి అడిగి తెలుసుకున్నారు.రైస్ మిల్లు ఓనర్లు, గుమస్తాలతో మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసిన రైస్ మిల్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ధాన్యం రకాన్ని, తేమ శాతాన్ని బట్టి మద్దతు ధర కంటే ఒక్క రూపాయి కూడా తగ్గకుండా ధరలను నిర్ణయించాలని మిల్లర్లఎల్కు సూచించారు.అలాగే రైతులు కూడా ధాన్యం తేమ విషయంలో గానీ ధర విషయంలో గాని ఎలాంటి సందేహాలున్నా, మిల్లర్లు కొనమని చెప్పినా కూడా మీకు అందుబాటులో వ్యవసాయ అధికారులు, మేము ఉంటామని తెలియజేయండి మేము మీ తరపున మిల్లుకు వచ్చి చెక్ చేస్తామని అన్నారు. రైతులు కూడా ఎవ్వరూ తొందర పడవద్దని ధాన్యం మిల్లర్స్ కొనుగోలు చేయకపోతే ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్ళండి అక్కడ అన్ని రకాల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో పాటు సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ధాన్యం విక్రయించే విషయంలో మధ్యదలారులను నమ్మి రైతులు మోసపోకండి నేరుగా మిల్లర్ తో గాని ఐకేపి కేంద్రంలో గాని అమ్ముకోవాలని అన్నారు.అలాగే ధాన్యం కొనుగోలు విషయంలో ఎవరు ఎలాంటి అసత్య ప్రచారాలు చేసి రైతులను భయాందోళనలకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు కూడా సహనంతో ఉంటూ ధాన్యానికి తగిన ధర ఇవ్వకపోయినా, కొనను అని చెప్పినా నేరుగా నాకే కాల్ చేయండని ఫోన్ నెంబర్ రైతులకు ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# భక్తజనసంద్రంగా యాదగిరిగుట్ట

**యాదగిరిగుట్ట :–నవభూమి:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. స్వామి వారిని దర్శించుకోడానికి ప్రముఖులు, భక్త జనం పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ధర్మ దర్శనానికి సుమారు 2 గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. దీంతో క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు.యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి క్షేత్రం ఆదివారం భక్తజనసంద్రమైంది. కార్తీక మాసం, వారాంతపు సెలవుదినం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో క్షేత్రానికి చేరుకున్నారు. వాహనాలతో పార్కింగ్ స్థలం నిండిపోగా క్షేత్రం చుట్టూ ఉన్న రింగ్‌రోడ్డులో కూడా వాహనాలను పార్కింగ్ చేశారు. కార్తీకమాసం పురస్కరించుకొని సత్యదేవుడి వ్రతాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపారాధన స్థలాల్లో భక్తులతో రద్దీ నెలకొంది. కొండపైన గర్భాలయంలో పాంచనారసింహులతోపాటు శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.కాగా, క్యూకాంప్లెక్స్‌లతోపాటు ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, శివాలయం, ప్రసాద విక్రయశాల, కొండకింద వ్రత మండపం, లక్ష్మీపుష్కరిణి, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట తదితర ప్రాంగణాలు భక్తులతో రద్దీగా మారాయి. ఆలయ ఉత్తర దిశలో ఫొటోలు దిగేందుకు భక్తులు పోటీపడ్డారు. అదేవిధంగా భక్తులను కొండపైకి తరలించేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొలిపిన అర్చకస్వాములు స్వయంభువులకు నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. కొండపైన శివాలయంలో శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో నిర్వహించారు.

